క్లుప్తంగా

నిమ్మకూరును సందర్శించిన నటుడు బాలకృష్ణ



నిమ్మకూరు(పామర్రు):హిందూపురం ఎమ్మెల్యే, దివంగత సీఎం ఎన్టీఆర్ తనయుడు, నటుడు నందమూరి బాలకృష్ణ మండలంలోని తన సొంత గ్రామమైన నిమ్మకూరును సోమవారం రాత్రి సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన బాలకృష్ణ సమావేశం పూర్తి అయిన అనంతరం నిమ్మకూరుకు వచ్చారు. బాలకృష్ణరాకతో నిమ్మకూరులో సందడి వాతావరణం నెలకొంది. ఆయన చుట్టూ కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి ఆప్యాయంగా పలకరించారు.

పామర్రు విద్యార్థి ప్రతిభ



పామర్రు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మల్లఖాంబ్ పోటీలలో తమ హైస్కూల్ విద్యార్థి విజేతగా నిలిచారని పామర్రు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం.ఏ ఇందిరారాణి తెలిపారు. స్థానిక ఎస్కేఆర్ఆర్ జెడ్పీ హైస్కూల్లో విజేత విద్యార్థిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9, 10 తేదీలలో భీమవరంలోని ఎస్సీహెచ్బీఆర్బీ హైస్కూల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మల్లఖాంబ్ పోటీలలో అండర్–14 విభాగంలో దొనె మహీధర్ విజేతగా నిలిచి బ్రాంజ్ మెడల్ను సాధించారని అన్నారు. మహీధర్ను, శిక్షణ ఇచ్చిన పీడీలో జీ మురళీ, రవి కిషోర్లను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

బైక్ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి దుర్మరణం

గుడివాడరూరల్: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందిన విషాద సంఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వన్టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్స్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ మోదుగుమూడి రంగారావు(44) మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై మార్కెట్ సెంటర్ నుంచి ఇంటికి వెళ్తుండగా బంటుమిల్లి రోడ్లో ఎదురుగా ముదినేపల్లి నుంచి గుడివాడ వైపుగా వేగంగా వస్తున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం బుధవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య అంకరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా కార్తికమాస పూజలు

మండవల్లి: మండలంలో కార్తికమాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం కానుకొల్లు, లింగాల, పెరికెగూడెం, అయ్యవారిరుద్రవరం, శోభనాద్రిపురం, అల్లినగరం, లోకుమూడి గ్రామాల్లోని విశ్వేశ్వరస్వామి ఆలయాలు, మండవల్లి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయాల్లో అర్చకులు పూజలు చేశారు.

జిల్లాలో తొలి గ్రంథాలయం అంగలూరులోనే...



గ్రంథాలయంలో వేలాది పుస్తకాల విజ్ఞాన బాంఢాగారం



అంగలూరు గ్రంథాలయం

గుడ్లవల్లేరు: ఉమ్మడి కృష్ణాజిల్లాలోని తొలి గ్రామీణ గ్రంథాలయం 1912లో అంగలూరులోనే వెలసింది. 1942లో ఇందులోనే బాలికోన్నత పాఠశాలను కూడా నిర్వహించారు. పాత భవనం స్థానే కొత్త భవనాన్ని 1930లో త్రిపురనేని లక్ష్మీ పెరుమాళ్లు నిర్మించారు. చల్లపల్లి జమీందారు యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహదూర్ ఇచ్చిన విరాళంతో ఈ గ్రంథాలయానికి రెండు అంతస్తుల భవనాన్ని కూడా నిర్మించారు. 250 గ్రంథాలతో ప్రారంభమైన ఈ లైబ్రరీ 112 ఏళ్ల తర్వాత ప్రస్తుతం వందలాది మంది చందాదారులతో వేలాది పుస్తకాల్ని కలిగి ఉంది.

నేడు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం...

అంగలూరుతో పాటు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రంథాలయాల్లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారులు పి.వి.వి.పద్మజ, టి.వాణి బుధవారం తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

గుడివాడ టౌన్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు షా గులాబ్చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయ అధికారి బి.వెంకట రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. చిన్నారులకు విచిత్ర వేషధారణ, 15న చదరంగం, క్యారమ్స్ పోటీలు, 16న వ్యాస రచన పోటీలు, 17న లఘు నాటికలు, 18న పుస్తకావిష్కరణ, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల చిన్నారులు ఈ పోటీలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించుకోవలసిందిగా ఆయన కోరారు.

కైకలూరు: ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలిదిండి గ్రంథాలయాధికారి రమేష్ బుధవారం తెలిపారు. తొలి రోజు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, వెంకట రమణయ్యలను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19న మహిళలకు క్రీడలు, రంగవల్లి, అల్లికల పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, ముగింపు వేడుక ఉంటుందని తెలిపారు.

మండవల్లి: నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రంథాలయంలో నిర్వహించనున్నట్టు గ్రంథాలయాధికారి షేక్ పర్వీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాల్లో చదువరులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈవో పీవీజే రామారావు
- డివిజన్స్థాయి ప్రధానోపాధ్యాయులతో సమావేశం



మాట్లాడుతున్న డీఈవో రామారావు, పక్కన డీవైఈవో పద్మరాణి

గుడివాడరూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని బుధవారం సాయంత్రం డీవైఈవో ఐ.పద్మరాణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నాణ్యమైన భోజనం అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పాఠశాలలు అభివృద్ధి చెందే విధంగా తీసుకోవాల్సిన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. ఉప విద్యాశాఖ అధికారి పద్మరాణి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చే విధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. సమావేశంలో డీసీఈబీ సెక్రటరి జాన్సాహెబ్, శ్యామ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

గుడివాడ టౌన్: స్థానిక శ్రీనివాస సెంటర్లో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ 416వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 400 ఏళ్లక్రితం వీరబ్రహ్మేంద్ర స్వామి రాసిన కాలజ్ఞాన విశేషాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామాజిక మార్పులకు అద్దంపడుతున్నాయన్నారు. వీరబ్రహ్మం కాలజ్ఞానాన్ని అనుసరించి సమాజం మసులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వసుధ బసవేశ్వరరావు, దేవస్థానం కమిటీ ప్రతినిధులు ఆర్. సురేష్బాబు, వై.కోటేశ్వరరావు, పి.రాజా రావు, ఎ.గోపి, ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పామర్రు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ హైస్కూల్లో పద్మశ్రీ ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో 'సత్ప్రవర్తన– ఆవశ్యకత' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు కాటూరి వెంకట మురళీకృష్ణ, నందిపాటి హేమంత్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందించేందుకు ఇటువంటి వ్యాసరచన పోటీలు ఉపయుక్తం అవుతాయన్నారు. 6వ తరగతిలో లంక అంకిత ప్రథమ బహుమతి సాధించిందని అన్నారు. 7వ తరగతిలో జోగా లలితకుమారి, 8వ తరగతిలో బొకినాల బాలాజీ, 9వ తరగతిలో నూతక్కి భాగ్యశ్రీ, 10వ తరగతిలో పెదపూడి సుజాతలు ప్రథమ స్థానం సాధించి బహుమతులను గెలుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం. ఏ ఇందిరారాణి, ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల, సభ్యులు బొగ్గవరపు హరిసత్యసాయి రమణ బాబు, ఉపాధ్యాయులు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పామర్రు: మండలంలోని ప్రాకర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాయన శివరామప్రసాద్కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిన సందర్భంగా డీఈవో పీవీజే రామారావు బుధవారం ఘనంగా సత్కరించారు. ఉయ్యూరు డివిజన్ ఎంఈవోలు, హెచ్ఎంల సమీక్ష సమావేశం అనంతరం శివరామప్రసాద్ను సత్కరించారు. ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించడం అభినందనీయమన్నారు.డీవైఈవో ఐ.పద్మరాణి, ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మొవ్వ: ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేపీవీఎస్వి ప్రసాద శాస్త్రిని బుధవారం కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవార్డు వరించటం ఆనందదాయకమని, తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించటానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కళాశాల ఆధ్యాపకులు ఆనంద్, విజయబేరి, వాసు బాబు, శ్రీనివాస రావు, రంగనాయకులు, సర్వా రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవం

గుడ్లవల్లేరు: కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో కార్తికమాసాన్ని పురస్కరించుకుని గుడివాడకు చెందిన కొండలమ్మ భక్తుడు ఇంటి రాము సౌజన్యంతో బుధవారం రాత్రి లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈఓ ఆకుల కొండలరావు ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: స్థానిక కోతిబొమ్మ సెంటర్లో నిర్మిస్తున్న రైల్వే ఓవర్బ్రిడ్జ్ పనుల కారణంగా గుడివాడ పట్టణ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ జి.బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

చెరువుల సాగుహక్కులకు వేలం

నందివాడ: ఇలపర్రు పంచాయతీ పరిధిలో ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం, మేడిన్ వెంకటాపురం గ్రామాలకు సంబంధించిన చెరువుల సాగు హక్కులకు పంచాయతీ కార్యదర్శి వినోద్కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇలపర్రు పంచాయతీకి చెందినవారు పాల్గొన్నారు. ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం గ్రామాలకు సంబంధించిన చెరువులను అప్పారావు అనే వ్యక్తి రూ.73,000 దక్కించుకున్నారు. మేడిన్ వెంకటపురానికి సంబంధించిన చెరువును చిట్టూరి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి రూ.20,000 కైవశం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

27 మద్యం సీసాలు స్వాధీనం

కైకలూరు: ఏలూరు ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్, స్థానిక ఎక్సైజ్ అధికారులు కలిదిండి మండలంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో ఇరువురు వ్యక్తుల నుంచి 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేశారు. ఒక కేసులో పట్టుబడిన వ్యక్తులు తిరిగి అదే తప్పు చేస్తే పీడీ యాక్టులు నమోదు చేస్తామని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ రమేష్ రమేష్ హెచ్చరించారు. దాడులో ఏలూరు ఎన్ఫోర్సుమెంటు సీఐ వైవీఎస్ఎస్ ఫణికుమార్, స్థానిక ఎస్ఐ ఆలీం, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండలంలోని డోకిపర్రు గ్రామ శివారు తురవాయిపాలెం గ్రామంలో బెల్టుషాపు ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్నారన్న సమాచారంతో సీఐ పి.వెంకటరమణ ఆదేశాలతో దాడి చేసి సోమగాని శ్రీకాంత్ను అదుపులోకి తీసుకుని 14 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడివాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ బి.హేమసుస్మిత తెలిపారు.

చిరుద్యోగులపై ప్రతాపం తగదు

గుడివాడ టౌన్: ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించాలే తప్ప వారి బతుకులపై భారం వెయ్యకూడదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్సీపీ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మాట్లాడారు. రూరల్ మండలం పర్నాస గ్రామం ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు పసలాది సునీత, బాత్రూం క్లీనర్గా పనిచేసే ఆయా ఎస్ ఝాన్సీరాణిలపై కూటమి నాయకులు కక్షకట్టి విధుల నుంచి తొలగించాలని వత్తిడి తేవడం సరైన విధానం కాదన్నారు. కూటమి పాలకవర్గ నాయకులు పేదలపక్షాన ఉండాలని డిమాండ్ చేశారు. ఐద్వా కార్యదర్శి పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

పామర్రు: స్థానిక వేణుగోపాల బృందావన భజన సమాజం ఆధ్వర్యంలో రాముల వారి దీపపు స్తంభానికి బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. రెండు రోజుల పాటు గ్రామోత్సవం నిర్వహిస్తారు. భక్తులు చెక్క భజన చేస్తూ రామ భక్తీ గీతాలను ఆలపిస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఇంటింటికీ రాముల వారికి నీరాజన హారతులు ఇచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాల రోడ్డులోని కొల్లి చలమారెడ్డి నివాస గృహం వద్ద రాములవారి కార్తిక సమారాధన జరుగుతుందని భజన గురువు కొల్లి సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాజం సభ్యులు మనోహర్రెడ్డి, రామిరెడ్డి, రాజశేఖర్రెడ్డి, దేవిరెడ్డి మోహన్రెడ్డి, భీమవరపు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

పామర్రు(తోట్లవల్లూరు): మండల గ్రామాలలో బుధవారం విద్యుత్ విజిలెన్స్ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కృష్ణ నాయిక్, విజిలెన్స్ ఈఈ సీహెచ్ వాసులు వివరాలను వెల్లడించారు. వారు మాట్లాడుతూ మండలంలో విద్యుత్శాఖ సిబ్బంది 30 బృందాలుగా ఏర్పడి గృహాలు, వ్యాపర సముదాయాలను తనిఖీ చేశారు. మొత్తం 2,035 సర్వీసులను తనిఖీ చేయగా వీటిలో 319 సర్వీసులు అదనపు లోడు వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరికి రూ.8,97,472 జరిమానా విధించామన్నారు. ఉయ్యూరు డెప్యూటీ ఈఈ హేమకుమార్, చల్లపల్లి, అవనిగడ్డ డెప్యూటీ ఈఈలు శివనాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజిలెన్సు డెప్యూటీ ఈఈ శ్రీలక్ష్మీనారాయణ, డివిజన్ ఏఈలు, తోట్లవల్లూరు సెక్షన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి ప్రణాళిక

పమిడిముక్కల: గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కాసాని వేద సుప్రజ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024– 25 జీపీడీపీపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆర్థిక సంఘ నిధులకు సంబంధించి పనులు ప్రతిపాదించాలన్నారు. మండల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వెలుగు ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ టి.విజయసారిథి ఆధ్వర్యంలో జీపీడీపీ శిక్షణను బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామాక్య సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్బాల్ పోటీలో ప్రతిభ

గుడివాడ టౌన్: బాస్కెట్బాల్ పోటీలలో తమ విద్యార్థి ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని జి.పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె విజేత విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరిగిన అంతర్జిల్లా బాస్కెట్బాల్ అండర్–19 విభాగంలో తమ విద్యార్థి ఎస్కే అబ్దుల్ రెహమాన్ పాల్గొన్న జట్టు విజేతగా నిలిచి బంగారు పతకం సాధించడం అభినందనీయం అన్నారు. రెహమాన్ను పాఠశాల కరస్పాండెంట్ పీవీవీ రామదుర్గ, ప్రెసిడెంట్ వి.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

105 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో అంగలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుడ్లవల్లేరు ఏఏఎస్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో 105 మంది విద్యార్థులకు బుధవారం కళ్లజోళ్లను ఉచితంగా పంపిణీ చేపట్టారు. దివంగత అరికెపూడి శివహర్ష స్మారకార్థం ఆయన తండ్రి ఏఆర్కే చౌదరి ఆర్థికసాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాస మూర్తి, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు పరంధామయ్య, విశ్వేశ్వరరావు, బాలాజి పాల్గొన్నారు.

మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ సభ్యులు

పామర్రు(తోట్లవల్లూరు): ఉచిత ధ్యాన శిక్షణ, మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీలను బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రపంచ పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకుడు పత్రీజీ మార్గదర్శకత్వంలో తోట్లవల్లూరు గ్రామంలో కృష్ణా జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ, కృష్ణా జిల్లా పిరమిడ్ సేవా దళ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా పీఎస్ఎస్ఎం అధ్యక్షురాలు రాజకుమారి, సీనియర్ పిరమిడ్ మాస్టర్, స్వర్ణలత పాల్గొన్నారు. హైస్కూల్ విద్యార్థులకు ఉచిత ధ్యాన శిక్షణ, శాఖాహార ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు సీనియర్ పిరమిడ్ మాస్టర్ జాస్తి సాంబశివరావు, కృష్ణా జిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ మూడే శివశంకర్రావు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ గాంధీ, చంద్రశేఖర్, లక్ష్మి, ధ్యాన బంధువులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరికోతలను వాయిదా వేసుకోవాలి

గుడివాడరూరల్: బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు వరికోతలను వాయిదా వేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం, నాగవరప్పాడు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ధాన్యం కొనుగోలు, మద్దతు ధర, కొనుగోలు విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతులందరూ వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి బోలెం అనంతలక్ష్మి, ఎఈవోలు వి.అనిత, బి.అనూష, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీపై మినుము విత్తనాలు

మండవల్లి: మండలంలోని మండవల్లి, కొర్లపాడు, పుట్లచెరువు గ్రామాల్లో వ్యవసాయాధికారి షేక్ జరీనా ఆధ్వర్యంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. రైతు సేవా కేంద్రాల్లో వీబీఎన్–8 అనే రకం మినుము విత్తనాలు రైతుసేవా కేంద్రాల్లో సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్టు జరీనా తెలిపారు. సర్పంచ్ యడాలి నాగేశ్వరరావు, వీఏఏలు సుబాని, చాప్లిన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఫిషరీస్ అసిస్టెంట్ వెంకయ్య, రైతులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: అపరాల పంటలో రైతులు విత్తన శుద్ధి చేసి చల్లుకోవాలని గన్నవరం ఏడీఏ సునీల్ తెలిపారు. కృష్ణాపురం గ్రామంలో బుధవారం జీఏపీ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. సునీల్ మాట్లాడుతూ కేజీ విత్తనానికి ఐదు మి.లీ ఇమిడాక్రోపిడ్ను కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. ఏఓ గణేష్రెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీలు కట్టిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. వీఏఏ బోలెం రత్నకుమారి, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆటల పోటీలు



గుడ్లవల్లేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాల బాలికలకు అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం కొనసాగాయి. ఈ పోటీలను వీక్యూబ్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నామని ఎంఈఓలు జి.గోపాలరావు, జగన్మోహనరావు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతుల ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. వీక్యూబ్ ఫౌండేషన్ అధినేతలు పామర్తి వీర రాఘవులు, మోదుగుమూడి అంకాలరావు, డైట్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకుడు వినయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

నిడుమోలు(మొవ్వ): మండలంలోని నిడుమోలు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ మొవ్వలో జరిగే ప్రజా పోరు ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తున్నట్లు నాయకులు వివరించారు. సీపీఎం నిడుమోలు శాఖ కార్యదర్శి ఉప్పల వెంకటాద్రి, సభ్యులు కొనకళ్ళ రాంబాబు, పామర్తి వీరాస్వామి, సీపీఎం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వాదశ ప్రత్యేక పూజలు

గుడ్లవల్లేరు: స్థానిక రుక్మిణీ సత్యాభామా సమేత వేణుగోపాల స్వామివారికి ద్వాదశ ప్రత్యేక పూజలను బుధవారం వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితుడు డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ నిర్వహించారు. ఆలయ పారంపర్య వంశీకులు వల్లభనేని లక్ష్మణరావు, అన్నపూర్ణ దంపతులు పీటలపై కూర్చొని స్వామివారికి ఈ పూజలను చేపట్టారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

రోడ్లపై ఆవుల సంచారం ఆపాలి

గుడివాడ టౌన్: పట్టణంలో విపరీతంగా ఆవులు రోడ్లపై సంచరించడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్సీపీ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో వారు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి 12.30 గంటల సమయంలో డ్రైవర్స్ కాలనీకి చెందిన ఎం .రంగారావు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఆవులు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి పక్కకు వెళ్లిన సమయంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని రంగారావు మృతి చెందారన్నారు. పట్టణంలో ప్రధాన రహదారులన్నీ ఆవులతో నిండి ప్రయాణికులను నిత్యం ఇబ్బంది పెడుతున్నాయన్నారు. ఆవుల వలన ప్రమాదాలపై నిర్లక్ష్య ధోరణి వహించడం సరికాదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల భాగస్వామ్యం అవసరం

గుడివాడ టౌన్: పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని ఏలూరు రోడ్, కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లి రోడ్, విజయవాడ రోడ్లలో పర్యటించారు. ఆ ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, శానిటరి ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిమ్మకూరును సందర్శించిన నటుడు బాలకృష్ణ



నిమ్మకూరు(పామర్రు):హిందూపురం ఎమ్మెల్యే, దివంగత సీఎం ఎన్టీఆర్ తనయుడు, నటుడు నందమూరి బాలకృష్ణ మండలంలోని తన సొంత గ్రామమైన నిమ్మకూరును మంగళవారం రాత్రి సందర్శించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన బాలకృష్ణ సమావేశం పూర్తి అయిన అనంతరం నిమ్మకూరుకు వచ్చారు. బాలకృష్ణరాకతో నిమ్మకూరులో సందడి వాతావరణం నెలకొంది. ఆయన చుట్టూ కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి ఆప్యాయంగా పలకరించారు.

పామర్రు విద్యార్థి ప్రతిభ

పామర్రు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన మల్లఖాంబ్ పోటీలలో తమ హైస్కూల్ విద్యార్థి విజేతగా నిలిచారని పామర్రు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం.ఏ ఇందిరారాణి తెలిపారు. స్థానిక ఎస్‌కేఆర్ఆర్ జెడ్పీ హైస్కూల్‌లో విజేత విద్యార్థిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9, 10 తేదీలలో భీమవరంలోని ఎస్‌సీహెచ్‌బీఆర్‌బీ హైస్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మల్లఖాంబ్ పోటీలలో అండర్-14 విభాగంలో దొనె మహీధర్ విజేతగా నిలిచి బ్రాంజ్ మెడల్‌ను సాధించారని అన్నారు. మహీధర్‌ను, శిక్షణ ఇచ్చిన పీడీలో జీ మురళీ, రవి కిషోర్‌లను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యక్తి దుర్మరణం

గుడివాడరూరల్: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన విషాద సంఘటన మంగళవారం అర్ధ రాత్రి జరిగింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డ్రైవర్స్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ మోదుగుమూడి రంగారావు(44) మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై మార్కెట్ సెంటర్ నుంచి ఇంటికి వెళ్తుండగా బంటుమిల్లి రోడ్‌లో ఎదురుగా ముదినేపల్లి నుంచి గుడివాడ వైపుగా వేగంగా వస్తున్న లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం బుధవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య అంకరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోవర్ధన్ కేసు నమోదు చేశారు.

జిల్లాలో తొలి గ్రంథాలయం అంగలూరులోనే...

గుడ్లవల్లేరు: ఉమ్మడి కృష్ణాజిల్లాలోని తొలి గ్రామీణ గ్రంథాలయం 1912లో అంగలూరులోనే వెలసింది. 1942లో ఇందులోనే బాలికోన్నత పాఠశాలను కూడా నిర్వహించారు. పాత భవనం స్థానే కొత్త భవనాన్ని 1930లో త్రిపురనేని లక్ష్మీ పెరుమాళ్లు నిర్మించారు. చల్లపల్లి జమీందారు యార్లగడ్డ శివ రామ ప్రసాద్ బహదూర్ ఇచ్చిన విరాళంతో ఈ గ్రంథాలయానికి రెండు అంతస్తుల భవనాన్ని కూడా నిర్మించారు. 250 గ్రంథాలతో ప్రారంభమైన ఈ లైబ్రరీ 112 ఏళ్ల తర్వాత ప్రస్తుతం వందలాది మంది చందాదారులతో వేలాది పుస్తకాల్ని కలిగి ఉంది.

నేడు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం...

అంగలూరుతోపాటు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రంథాలయాల్లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారులు పి.వి.వి.పద్మజ, టి.వాణి బుధవారం తెలిపారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

గుడివాడ టౌన్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయ అధికారి బి.వెంకట రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. చిన్నారులకు విచిత్ర వేషధారణ, 15న చదరంగం, క్యారమ్స్ పోటీలు, 16న వ్యాస రచన పోటీలు, 17న లఘు నాటికలు, 18న పుస్తకావిష్కరణ, 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆసక్తి గల చిన్నారులు ఈ పోటీలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించుకోవలసిందిగా ఆయన కోరారు.



గ్రంథాలయంలోని పుస్తకాలు

కైకలూరు: ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలిదిండి గ్రంథాలయాధికారి రమేష్ బుధవారం తెలిపారు. తొలి రోజు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, వెంకట రమణయ్యలను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18న విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు, 19న మహిళలకు క్రీడలు, రంగవల్లి, అల్లికల పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, ముగింపు వేడుక ఉంటుందని తెలిపారు.



అంగలూరు గ్రంథాలయం

మండవల్లి: నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి షేక్ పర్వీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాల్లో చదువరులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈవో పీవీజే రామారావు
- డివిజన్‌స్థాయి ప్రధానోపాధ్యాయులతో సమావేశం



మాట్లాడుతున్న డీఈవో రామారావు, పక్కన డీవైఈవో పద్మరాణి

గుడివాడరూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్‌లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని బుధవారం సాయంత్రం డివైఈవో ఐ.పద్మరాణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నాణ్యమైన భోజనం అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పాఠశాలలు అభివృద్ధి చెందే విధంగా తీసుకోవాల్సిన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. ఉప విద్యాశాఖ అధికారి పద్మరాణి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చే విధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. సమావేశంలో డీసీఈబీ సెక్రటరి జాన్‌సాహెబ్, శ్యామ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

గుడివాడ టౌన్: స్థానిక శ్రీనివాస సెంటర్‌లో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ 416వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 400 ఏళ్లక్రితం వీరబ్రహ్మేంద్ర స్వామి రాసిన కాలజ్ఞాన విశేషాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామాజిక మార్పులకు అద్దంపడుతున్నాయన్నారు. వీరబ్రహ్మం కాలజ్ఞానాన్ని అనుసరించి సమాజం మసులుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వసుధ బసవేశ్వరరావు, దేవస్థానం కమిటీ ప్రతినిధులు ఆర్. సురేష్‌బాబు, వై.కోటేశ్వరరావు, పి.రాజారావు, ఎ.గోపి, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పామర్రు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ హైస్కూల్‌లో పద్మశ్రీ ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో 'సత్ప్రవర్తన- ఆవశ్యకత' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్ష, కార్యదర్శులు కాటూరి వెంకట మురళీకృష్ణ, నందిపాటి హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందించేందుకు ఇటువంటి వ్యాసరచన పోటీలు ఉపయుక్తం అవుతాయన్నారు. 6వ తరగతిలో లంక అంకిత ప్రథమ బహుమతి సాధించిందని అన్నారు. 7వ తరగతిలో జోగా లలితకుమారి, 8వ తరగతిలో బొకినాల బాలాజీ, 9వ తరగతిలో నూతక్కి భాగ్యశ్రీ, 10వ తరగతిలో పెదపూడి సుజాతలు ప్రథమ స్థానం సాధించి బహుమతులను గెలుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం. ఏ ఇందిరారాణి, ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల, సభ్యులు బొగ్గవరపు హరిసత్యసాయి రమణబాబు, ఉపాధ్యాయులు సుబ్బమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పామర్రు: మండలంలోని ప్రాకర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాయన శివరామప్రసాద్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించిన సందర్భంగా డీఈవో పీవీజే రామారావు బుధవారం ఘనంగా సత్కరించారు. ఉయ్యూరు డివిజన్ ఎంఈవోలు, హెచ్ఎంల సమీక్ష సమావేశం అనంతరం శివరామప్రసాద్‌ను సత్కరించారు. ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించడం అభినందనీయమన్నారు.డీవైఈవో ఐ.పద్మరాణి, ఎంఈవోలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మొవ్వ: ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేపీవీఎస్‌వి ప్రసాద శాస్త్రిని బుధవారం కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించటానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కళాశాల అధ్యాపకులు ఆనంద్, విజయ బేరి, వాసు బాబు, శ్రీనివాస రావు, రంగనాయకులు, సర్వారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష దీపోత్సవం

గుడ్లవల్లేరు: కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో కార్తికమాసాన్ని పురస్కరించుకుని గుడివాడకు చెందిన కొండలమ్మ భక్తుడు ఇంటి రాము సౌజన్యంతో బుధవారం రాత్రి లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ఈఓ ఆకుల కొండలరావు ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి ఈ దీపోత్సవంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లో నిర్మిస్తున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనుల కారణంగా పట్టణ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ తదితర ప్రాంతాలలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయంకలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ జి.బి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకువిద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

చెరువుల సాగుహక్కులకు వేలం

నందివాడ: ఇలపర్రు పంచాయతీ పరిధిలో ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం, మేడిన్ వెంకటాపురం గ్రామాలకు సంబంధించిన చెరువుల సాగు హక్కులకు పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇలపర్రు పంచాయతీకి చెందినవారు పాల్గొన్నారు.ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం గ్రామాలకు సంబంధించిన చెరువులను అప్పారావు అనే వ్యక్తి రూ.73,000 దక్కించుకున్నారు. మేడిన్ వెంకటపురం చెరువును చిట్టూరి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి రూ.20,000 కైవశం చేసుకున్నారు.

27 మద్యం సీసాలు స్వాధీనం

కైకలూరు: ఏలూరు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, స్థానిక ఎక్సైజ్ అధికారులు కలిదిండి మండలంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కలిదిండి, సానారుద్రవరం గ్రామాల్లో ఇరువురు వ్యక్తుల నుంచి 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేశారు. ఒక కేసులో పట్టుబడిన వ్యక్తులు తిరిగి అదే తప్పు చేస్తే పీడీ యాక్టులు నమోదు చేస్తామని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ రమేష్ హెచ్చరించారు. దాడులో ఏలూరు ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ వైవీఎస్‌ఎస్ ఫణికుమార్, స్థానిక ఎస్ఐ అలీం, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండలంలోని డోకిపర్రు గ్రామ శివారు తురవాయిపాలెం గ్రామంలో బెల్టుషాపు ద్వారా అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్నారన్న సమాచారంతో సీఐ పి.వెంకటరమణ ఆదేశాలతో దాడి చేసి సోమగాని శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని 14 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడివాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ బి.హేమసుస్మిత తెలిపారు.

చిరుద్యోగులపై ప్రతాపం తగదు

గుడివాడ టౌన్: ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించాలే తప్ప వారి బతుకులపై భారం వెయ్యకూడదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో మాట్లాడారు. రూరల్ మండలం పర్నాస గ్రామం ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు పసలాది సునీత, బాత్రూం క్లీనర్‌గా పనిచేసే ఆయా ఎస్ రుబ్సీరాణిలపై కూటమి నాయకులు కక్షకట్టి విధుల నుంచి తొలగించాలని వత్తిడి తేవడం సరైన విధానం కాదన్నారు. కూటమి పాలకవర్గ నాయకులు పేదలపక్షాన ఉండాలని డిమాండ్ చేశారు. ఐద్వా కార్యదర్శి పి.రజిని పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

పామర్రు: స్థానిక వేణుగోపాల బృందావన భజన సమాజం ఆధ్వర్యంలో రాముల వారి దీపపు స్తంభానికి బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. రెండు రోజులు గ్రామోత్సవం నిర్వహిస్తారు. భక్తులు ఇంటింటికీ రాముల వారికి నీరాజన హారతులు ఇచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాల రోడ్డులోని కొల్లి చలమారెడ్డి నివాస గృహం వద్ద రాములవారి కార్తిక సమారాధన జరుగుతుందని భజన గురువు కొల్లి సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాజం సభ్యులు మనోహర్‌రెడ్డి, రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దేవిరెడ్డి మోహన్‌రెడ్డి, భీమవరపు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

పామర్రు(తోట్లవల్లూరు): మండల గ్రామాలలో బుధవారం విద్యుత్ విజిలెన్స్ తనిఖీలను నిర్వహించారు. ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కృష్ణ నాయక్, విజిలెన్స్ ఈఈ సీహెచ్ వాసులు వివరాలను వెల్లడించారు. వారు మాట్లాడుతూ మండలంలో విద్యుత్‌శాఖ సిబ్బంది 30 బృందాలుగా ఏర్పడి గృహాలు, వ్యాపర సముదాయాలను తనిఖీ చేశారు. మొత్తం 2,035 సర్వీసులను తనిఖీ చేయగా వీటిలో 319 సర్వీసులు అదనపు లోడు వినియోగిస్తున్నట్లు తెలిపారు. వీరికి రూ.8,97,472 జరిమానా విధించామన్నారు. ఉయ్యూరు డెప్యూటీ ఈఈ హేమకుమార్, చల్లపల్లి, అవనిగడ్డ డెప్యూటీ ఈఈలు శివ నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజిలెన్సు డెప్యూటీ ఈఈ శ్రీలక్ష్మీనారాయణ, డివిజన్ ఏఈలు, తోట్లవల్లూరు సెక్షన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి ప్రణాళిక

పమిడిముక్కల: గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కాసాని వేద సుప్రజ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024- 25 జీపీడీపీపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆర్థిక సంఘ నిధులకు సంబంధించి పనులు ప్రతిపాదించాలన్నారు. ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వెలుగు ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ టి.విజయసారిధి ఆధ్వర్యంలో జీపీడీపీ శిక్షణను బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామాక్య సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలో ప్రతిభ

గుడివాడ టౌన్: బాస్కెట్‌బాల్ పోటీలలో తమ విద్యార్థి ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని జి.పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె విజేత విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరిగిన అంతర్‌జిల్లా బాస్కెట్‌బాల్ అండర్-19 విభాగంలో తమ విద్యార్థి ఎస్‌కే అబ్దుల్ రెహమాన్ పాల్గొన్న జట్టు విజేతగా నిలిచి బంగారు పతకం సాధించడం అభినందనీయం అన్నారు. రెహమాన్‌ను పాఠశాల కరస్పాండెంట్ పీవీవీ రామదుర్గ, ప్రసిడెంట్ వి.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కొనసాగుతున్న ఆటల పోటీలు

గుడ్లవల్లేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాల బాలికలకు అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం కొనసాగాయి. ఈ పోటీలను వీక్యూబ్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నామని ఎంఈఓలు జి.గోపాలరావు, జగన్‌మోహనరావు తెలిపారు. విజేతలకు గురువారం బహుమతుల ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. వీక్యూబ్ ఫౌండేషన్ అధినేతలు పామర్తి వీర రాఘవులు, మోదుగుమూడి అంకాలరావు, డైట్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకుడు వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీ

పామర్రు(తోట్లవల్లూరు): ఉచిత ధ్యాన శిక్షణ, మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీలను బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. ప్రపంచ పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకుడు పత్రీజీ మార్గదర్శకత్వంలో తోట్లవల్లూరు గ్రామంలో కృష్ణా జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ, కృష్ణా జిల్లా పిరమిడ్ సేవా దళ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా పీఎస్ఎస్ఎం అధ్యక్షురాలు రాజకుమారి, సీనియర్ పిరమిడ్ మాస్టర్, స్వర్ణలత పాల్గొన్నారు. హైస్కూల్ విద్యార్థులకు ఉచిత ధ్యాన శిక్షణ, శాఖాహార ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు సీనియర్ పిరమిడ్ మాస్టర్ జాస్తి సాంబశివరావు, కృష్ణా జిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ మూడే శివశంకర్‌రావు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ గాంధీ, చంద్రశేఖర్, లక్ష్మి, ధ్యాన బంధువులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్లపై ఆవుల సంచారం ఆపాలి

గుడివాడ టౌన్: పట్టణంలో విపరీతంగా ఆవులు రోడ్లపై సంచరించడం వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో వారు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి 12.30 గంటల సమయంలో డ్రైవర్స్ కాలనీకి చెందిన ఎం.రంగారావు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఆవులు అడ్డురావడంతో వాటిని తప్పించబోయి పక్కకు వెళ్లిన సమయంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొని రంగారావు మృతి చెందారన్నారు. ఆవుల వలన ప్రమాదాలపై నిర్లక్ష్య ధోరణి వహించడం సరికాదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజల భాగస్వామ్యం అవసరం

గుడివాడ టౌన్: పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఏలూరు రోడ్, కోతిబొమ్మ సెంటర్, బంటుమిల్లి రోడ్, విజయవాడ రోడ్‌లలో పర్యటించారు. చెత్త, ఇతర వ్యర్థాలను తొలగించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

105 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో అంగలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో 105 మంది విద్యార్థులకు బుధవారం కళ్లజోళ్లను ఉచితంగా పంపిణీ చేపట్టారు. దివంగత అరికెపూడి శివహర్ష స్మారకార్థం ఆయన తండ్రి ఏఆర్‌కే చౌదరి ఆర్థికసాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ తెలిపారు. హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు పరంధామయ్య, విశ్వేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

నిడుమోలు(మొవ్వ): నిడుమోలు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ మొవ్వలో జరిగే ప్రజా పోరు ధర్నాని జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. సీపీఎం నిడుమోలు శాఖ కార్యదర్శి ఉప్పల వెంకటాద్రి, సభ్యులు కొనకళ్ళ రాంబాబు, పామర్తి వీరాస్వామి, సీపీఎం మండల కార్యకర్తలు పాల్గొన్నారు.